# సేవింగ్ లో షేవింగ్

టక్...టక్...టక్...టక్...తలుపు...తలుపు...తలుపు....(తలుపు తట్టుతున్న శబ్దం—)

అమ్మడు (వచ్చి తలుపుతీస్తూ)—

"ఏమండీ! యింత అర్ధరాత్రివరకూ ఎక్కడ నిద్దురపోతున్నారండీ! ఏమిటండీ! అంతకంతకూ-చిన్నపిల్లలైపోతున్నారు. ఓ కబురూ-కాకరకాయా లేకుండా-సినీమా రెండాటలూ చూసూ కూచోపోతే వేళుండగా ఇంటికి జేరుకోరాదూ? వెధవ సినీమా పిచ్చి! ఇంతకీ మిమ్మల్ననాల్సిన పరిస్థితి కాదులెండి! అంటూ తలుపుతీసీ-తీస్తూనే ఝుఠాయించేస్తోంది యింటి యజమానురాలు.

వాసుదేవరావు: నోరుముయ్యవే! అవతల స్నేహితుడొకడున్నాడు.

అమ్మడు: మనమే చాల కేడుస్తుంటే-యీ కొంపలో ఇదొకటా! బాగుంది. యిరుకుసందూ, భీముడు బుర్రా.

వా: బాగుంది-మరి ఒకరోజు కట్లాగో-ఊరుకుందూ! హలోమిష్టర్!...సన్యాసిరాజూ! కమాన్! కమాన్! (స్విచ్ వేసి) చూడు - సన్యాసిరాజూ! ఆ క్యాంపు కాట్ మీద పడుకో-నేనిలా పడుకుంటా.

సన్యా: ఎందుకోయ్! నే నే ఆ ఉయ్యాలబల్లమీద పడుకుంటా.

వా: ఇస్! పడుకోవయ్యా ఏదో రెండు ఘడియలు కళ్లుమూసుకుంటే-తెల్లారిపోతుంది.

స: చంపుతున్నావ్! సరే. ఆ! అన్నట్టు అద్దెలోయ్?

వా: ఇరవైఆరు-గానీ, నిద్రొస్తుంది పడుకో.

(స్విచ్ ఆఫ్ చేసి పడుకుంటాడు)

*　　　*　　　*

(ఉదయం సుమారు ఏడుగంటలవేళ - స్థలం వంటిల్లు.)

వా: రావోయ్! రాజూ!

స: అహా! నా కలవాటు లేదోయ్!

వా: నీ తస్సాదియ్యా-మొహమాటం అయితే ఎలాగోయ్! కప్పు కాఫీకి నిన్న హోటల్లోఉన్న అలవాటు-ఇక్కడ లేదూ?

స: చంపుతావోయ్! అబ్బ-మళ్ళీ-ఈ ఇడ్లీ ఎందుకోయ్? అయ్య బాబోయ్! నేనేం మనిషి ననుకున్నావా? లేక మృగాన్ననుకున్నావా? నాలుగు వోసెలే!

వా: నీ అసాధ్యం గూలా! సమయానికి నూతి కెళ్ళిందిగానీ! వింటే చంపేసిపోను యిద్దర్నీ-నువ్ చేస్తున్న హంగామాకి. ఇష్-ఊరుకో-సైలన్స్.

స: అయ్య బాబోయ్-చచ్చే చిక్కే! (రహస్యంగా) నువ్వు రెండు తీసుకో.

వా: ఇంకేం గొడవ చెయిబోకు.

స: (భయంతో) అయితే సరి.

*　　　*　　　*

స: సెలవ్ వాసూ!

వా: నమస్తే! దయుంచు.

స: నే కాదు; దయుంచాల్సింది-నీవు. సెలవ్ మరి - ఒకవేళ హెడ్ గుమాస్తాగారేమైనా చెప్తే; ముప్పావులాడబ్బులిచ్చుకొని వెంటనే టెలిగ్రాం యిచ్చేస్తే! కాకిలా వచ్చి వాల్తా.

వా: ఓస్-నువ్వంతగా చెప్పాలిటోయ్?

స: సెలవ్ మరి-నమస్తే-వెళ్ళొస్తా!

## శ్రీ దేశరాజు శేషగిరిరావు

వా: నమస్తే! సెలవ్.

స: అన్నట్టు ఎడ్రస్ జ్ఞాపకముందా? వ్రాసుకున్నావ్ కావు.

వా: అనేకదోయ్-వెలంపాలెం-వాల్టేర్ R. S.

స: చంపేశావు - అది కాదోయ్. (వీధిలో బస్ బంయ్ - బంయ్-మంమటూన్న హారన్ శబ్దం) అప్పుడే వచ్చేసింది-వస్తా-వస్తా (ఆత్రుతగా వీధిలోకి పరుగెడుతూ) ఆపండోయ్-ఆపండోయ్-(కేకలేస్తాడు. అప్పుడే పది అడుగులు దాటేసి కాఫీక్లబ్ దగ్గర ఆగుతుంది.

సన్యాసిరాజు (పరుగెడుతూ) - వస్తా-వస్తానోయ్ ఎడ్రెస్: కేరాఫ్ R. M. పాత్రుడు గారు. అస్సాం గార్డెన్సు-వాల్టేర్ రాసుకో-వస్తా మరి.

*　　　*　　　*

స్థలం: వంటిల్లు-సమయం-10 గం॥ ఉదయం (భోజనాల సమయం)

వా: (భోం చేస్తూ) అమ్మడూ! నీ కంతకంతకు మతిపోతూంది. మరి-బుద్ధిరాదేమో! అనిపిస్తోంది. రాత్రా పెద్దమనిషి విని-ఏం అనుకున్నాడో! మొన్నటికి మొన్న మా తమ్ముడొస్తే విదలించి పారేశావ్! ప్రాయానికి చిన్నవాడైనా - చదువుకు పెద్దవాడేనా? B. A. చదువుతూన్న వాడు ఆమాత్రం అర్థం చేసుకో లేడూ?

అమ్మడు: (విసనకర్రతో విసురుతూ దగ్గరగా కూచుంటుంది) నే జేసిన ఘోర తప్పిదమేమిటి ప్రభూ? ఆయన వాళ్లకు ఆకుల్లోనూ-కానివాళ్లకు కంచాల్లోనూ-అన్నట్లుంది మీ వ్యవహారం-మా వెంకటిగాడికి ఏదైనా పనిప్పించండీ-ఏడాదై ఏ పనీ లేక ప్యాసై కూర్చున్నాడండీ అంటే. అందుకు చేతులు రావు-ఎవడండీ ఆ ఆషాఢభూతి-ఎవరెట్లా ఏడుస్తే నాకేం! నా సంగతేమిటో చూస్తే సరి.

వా: నీకేం నిక్షేపంలా! ఏం తక్కువ చేశాను? నీకేదైనా లోటుచేస్తే అనాలి.

అ: ఓ! అన్నీ చేశారు-అంచుకు లోగ రొక్కలైతే లోటు. గాజులకే గతి లేదు ఇప్పటికి!

వా: ఓ! అదా ఈ దెప్పిపొడుపులకి కారణం-పులుసుపోయ్-చెప్తా!

అ: ఇంట్లో ఇల్లాలు లేదంటే-పెళ్లామా అని పిల్చాడట. చింతపండు తెమ్మని రెండురోజులైంది.

వా: అయితే యింతకూ ఏమున్నట్లు

అ: మజ్జిగవుంది.

వా: అదేపోయ్.

అ: జీతం అందుతే చిల్లర సామాన్లు తెస్తామన్నారు. తెస్తేగానీ, నే వేగలేనీ వచ్చేపోయే వెధవకొంపలో!

వా: నోరెందుకు పారేస్తావ్! మొన్న మా తమ్ముడూ-ఈరోజుకి సన్యాసిరాజూ-వీళ్లేగా చుట్టాలు. ఇంతకీ నీ వన్న గాజులు తెచ్చాంలే!

అ: బహువచనం ప్రయోగిస్తున్నారు-యిద్దరూ కలిసి చేసిన బేరం గామోసు.

వా: బేరానికేముంది. ఈ రోజుల్లో! అంతా-ఫిక్స్డ్ రేట్లూ-క్యాష్ మెమోలూ - బోర్డులేగా. అదిచూచి అట్లాంటివి ఓ రెండురూపాయల గాజులు అట్టపెట్టెలో వేశాను. కోటుజేబులో ఉన్నయ్.

అ అయితే! ఇంతకూ, నిన్న బిల్లెంత?

వా. రూ 8-0-3



“నోరుముయ్యవే! అవతల స్నేహితు డొకడున్నాడు.”

అ: ఆ కానీకూడా ఎందుకండీ! సెల్ఫు టాక్సులా చివర-అవునుగానీ ఎందుకండీ అంత ఖర్చు ఒక్క రాత్రికి?

వా: ఆ, ఏదో పోనిస్తూ-వాడొకడు వాడుగా! టిక్కెట్లు 2-8-0 జీడిపప్పు ప్యాకెట్స్ 0-4-0 రిక్షా 0-12-0 భోజనం 1-8-0 సిగరెట్లు 1-0-8 మొత్తం. రు. 6-0-8 నీ గాజులు 2 రూపాయలతో ఎనిమిది రూపాయల కానీ.

అ: ఏడిసినట్టే ఉంది-వ్యవహారం-ఇంట్లో పస్తు-బయటదస్తు. ఆ మిగతాది నాము ఖాన తగలెయ్యండి.

వా: ఏదో పోనిస్తూ!

అ: ఆ గాజులేవీ?

వా: కోటుజేబులో ఉన్నాయనేగా చెప్పింది.

(చేతులు కడుక్కోవటానికి లేస్తాడు)

అమ్మడు గదిలోకెళ్లి కోటు పట్టుకొస్తుంది.

అ: ఇదెవరిదంట! ఈ కోటూ! ఈ వేషం.

వా: (నివ్వెరపోయి) సన్యాసిరాజుదే! తొందర్లో నా కోటు తొడిగేశాడు. అరి వీడి తస్సాదియ్యా! జీతంకూడా అందులోనే ఉండిపోయిందే?

* * * *

సమయం: 11 గంటలు. పగలు.

అమ్మడు ఉయ్యాల బల్లపై ఊగుతూ పత్రిక చదువుతూంది. వీధి తలుపుచప్పుడు.

# రావణాఫిరంగులు

"శతఘ్ని" అంటే నూరు మందిని ఒక్కసారిగా చంపి వేసేది. అనగా ఒక్కదెబ్బతో చాలామందిని చంపివేసేద అని అర్థం. రామాయణకాలంలో ఫిరంగులు ఉన్నాయి. విశ్వామిత్రుడు శ్రీరామచంద్రునకు అస్త్రవిద్య నేర్పుతూ అనేక అస్త్రములను యిచ్చెను. వానిలో "ఆగ్నేయము" "శిఖరము" అనేవి రెండు ఉన్నాయి.

"ఆగ్నేయమస్త్రన్దయితం
శిఖరన్నామనామతః

"శిఖర" శబ్దమునకు జ్వలించు సాధనమని పండితులు అర్థం చెప్పియున్నారు.

హరివంశములో అగ్న్యస్త్రమును గూర్చిన శ్లోకం.

ఆగ్నేయమస్త్రం లబ్ధ్వాచ
భార్గవాత్సగరోనృపః
జిగాయ పృథివీం హత్వా
తాలజింఘాన్సహైహయాన్.

తా. సగరచక్రవర్తి భార్గవదత్తములయిన అగ్న్యస్త్రములను గైకొని తాలజంఘులను హైహయులను జంపి పృథివిని జయించెను.

రామాయణంలో ఉన్న అయోధ్యానగర వర్ణనయందు కోటగోడలపై యంత్రములు అమర్చబడినట్లు చెప్పబడింది.

"పెద్దపెద్ద 'శత్రు వినాశక యంత్రము లమర్చబడిన కోటగోపురములు సర్వాభరణ భూషితురాలగు స్త్రీవలె ప్రకాశించును" అని ఉన్నది. శతఘ్నులవంటి యితర యంత్ర సాధనములు రామాయణములో చాలా సందర్భములలో వర్ణింపబడియున్నవి. శతఘ్ని యినుముతో చేయబడునని చెప్పబడింది. శతఘ్నుల పరిమాణము పడగొట్టబడిన పెద్దపెద్ద చెట్ల మొదళ్ళవలె "ప్రకాండములవలె" ఉండునని చెప్పబడింది. "వానిని కోటగోడలపై నిలువబెట్టుటయేగాక. యుద్ధరంగంలోనికి కూడా తీసికొని పోయెదరు" అని వర్ణింపబడెను. లంకలో రావణాసురునివద్ద తుపాకులు, ఫిరంగులు ఉన్నట్లు చెప్పబడింది. ఉరుము ఉరిమినట్లుగా ధ్వనిచేస్తూ రివ్వున ఆకాశవీధిని ఎగిరిపోయేగోళము (గుండు) గురించి మహాభారతంలో వర్ణింపబడింది.

ఈ ఫిరంగికి శతఘ్నియని పేరు. ఈ శత్రునాశక యంత్రములను దేవశిల్పియగు విశ్వకర్మ కనిపెట్టినట్లుగా పురాణాల వల్ల తెలుస్తోంది అని "హిందూ ధర్మశాస్త్రము"లో (Code of Gentoo Laws) హాల్‌హెడ్ పండితుడు వ్రాసియున్నాడు."

# సేవింగ్‌లో షేవింగ్

టక్...టక్...టక్...

అః వచ్చేపోయేవా రందరికీ తలుపు తీయిచ్చనేగామోలు ఈ ఫ్రంటు పోర్షనిచ్చారు. వెధవ బాధా అని.

(లేచి తలుపు తీస్తుంది)

సన్యాసిరాజు ప్రవేశించి: ఏమండీ వాసు ఆఫీస్‌కి వెళ్ళిపోయాడనుకుంటా?

అ: వెళ్ళక యింట్లో గూర్చుంటే; దినాలు గడవాలిగా!

స: పొరపాటున...నే...నేను...వాడి కోటు.

అ: కోటుమాటకేం-అందులో పర్సిలా పారెయ్యండి. గాజులపెట్టె కూడా ఉంది టగా!

స: ఆ...అవునండీ...నిన్న...

అ: సరే నా కంతా తెల్సు

స: ఇదిగో కోటు...మావాడిదో.

అ: అల్లా పడేయండి.

స: నా కోటు మీ గదిలో...

అ: ఉండండి తెచ్చియిస్తా.

స: (తనలో వచ్చేనురా బాబూ-ఈవిడ వద్ద ఎట్లా ప్రవర్తించాలో నాకేం అర్థం గాకుండా ఉంది.

అ: (కోటుతెచ్చి) ఇదిగో మీ కోటు.

స: అంటే...ఈ పూట నాకు...మ...మరి....బస్సు...లేదండీ....మధ్యాహ్న మెయిలుకే (నీళ్లు నములుతాడు.)

అ: (ఈ వెధవాయింగారికి అతిసరు తగలెయ్యాలి కామోసు అని తనలో అనుకొని) అయితే భోజనం చేశారా? లేదా?

స: లేదండీ...పోనీ...హోటలు కెళిపోతా...

అ: సరే అయితే-(అని తలుపేసుకోబోతూంది.)

స: అక్కగారూ! చిన్న మనవి... చేతిలో డబ్బైపోయింది. వాడొచ్చాక చెప్పొచ్చు-ఓ పన్నెండణాలు యిప్పించండి-అందులో...

అ: పన్నెండణాలేమిటి ఖర్మం (అని పర్సుతీసి (యిందండి-)అంటూ రూపాయి పదిహేనణాల మూడు కాన్లిస్తుంది.

స: ఇంతెందుకండీ?

అ: ఉంచండి-ట్రయినుకూడా ఉండాలిగా మరి. దానితో ఒక నోటు పూర్తయినట్లు లెక్కైనా తేల్తుంది.

స: సెలవ్...(అని వెళిపోతాడు)

అ: (తనలో) భోజనాలుపెట్టి భోక్తలకు మళ్లే సంభావనలుకూడా సమర్పించుకోవాల్సి వచ్చింది. వెధవపట్నం కాపురం

# ★ సేవింగ్‌లో షేవింగ్ ★

-ఛీ-అని దభాలున తలుపేసుకొని మళ్లీ పత్రిక తీసింది.

*  *  *  *

అ: ఏమండీ ఈ చీరంతో చెప్పుకోండి.

వా: నేనేం చెప్పగలను.

అ: చెబితేనే తెలివి!

వా: చెప్పుకోలేకపోతే-పరీక్ష పోయినట్లే! ఇల్లాంటి పరీక్షలు ఏ యూనివర్సిటీ కండక్టు చేయదు. సరేగానీ సన్యాసిరాజుకు టెలిగ్రాం యిచ్చాను-అర్జంటుగా *M. O.* చేయమని.

అ: ఏడిసినట్లేఉంది-ఏంటా తొందర? ఏలినవారు సొమ్ము ఏట్లో పడిపోదంటారు. అదిగో మీ కోటూ-మీ పర్సూ.

వా: భలేతమాషాగా ఉందే! నాకేం అర్థం కావటంలేదు.

అ: అర్థానికేముంది? మీ కోటిచ్చి ఆయన దాయన పట్టుకెళ్ళాడు.

వా: పాపం! ఎంత నీతిపరుడో చూశావా మరి!

అ: ఓ! చాలా నీతి-మీ బిల్లును రౌండాఫ్ చేయాల్సొచ్చింది కూడా!

వా: అంటే?

అ: అరటిచెట్టు పూర్తయింది.

వా: నాకంతా అగమ్యగోచరంగా ఉంది.

అ: అతనికి భోజనానికి డబ్బు లేదంటాడు. పన్నెండణాలివ్వమన్నాడు. పన్నెండణాలేం ఖర్మం; 1-15-9 ఇస్తే పది పూర్తవుతాయి-పాపం రైలు ఖర్చు కూడా కలిసొస్తుందని అట్లా చేశా.

వా: ఏడిసినట్లే ఉంది నీ తెలివి-నేనో పదిహేనణాలు టెలిగ్రాంకి తగలేశా.

*  *  *

అ: ఇంక ఈ సంసారంలో ఎంత కష్టంచేసినా-ప్రతీ శిలా పనికిరాని ఖర్చులే పద్దులో కనబడుతూంటే గట్టెక్కలా లేదు నా మటుకు.

వా: పోనిద్దూ; దానిమాటకేంగానీ-చీర ఖరీదెంత?

అ: రూ 17-0-0

వా: ఏడిశావ్-వలపట్ట పదిహేను రూపాయలంటావ్. ఆ ఖరీదుకు కోయంబత్తూరు చీరలొస్తున్నయ్. మహా అవుతే పది రూపాయలు.

అ: (బిల్లు తెచ్చి) ఎంతో చూడండీ!

వా: అనొచ్చు-బిల్లు పదిహేడే! మన యింటివారబ్బాయికి నాణ్యం తెలియదు. (చీరంతా చూసి. లేబిల్ చూస్తూ;) చూశావా? లేబిల్ మీద రూ 11-0-0 లే ఉంది.

అ: (చూసి విస్తుపోయి) అవునండీ. సరే కుర్రాడు సాయంత్రం రాగానే యిప్పించేసి ఇంకొకటి తెమ్మంటా.

*  *  *  *

అ: అదేమిటండీ ఆ ప్యాకెట్

వా: ఆ అదే-నేను పదిరోజులనుండీ అనుకుంటున్నా-ఈ వెధవ నలిబాధ పడలేక-అందుకని అసలు "లూధియానా" స్వెట్టర్లు రెండు తెచ్చేశాను. నీ కొకటి-నాకొకటి-

అ: ఇంక మిమ్మల్ని విశాఖపట్నం పిచ్చాసుపత్రిలో చేర్పించటానికి మా వాళ్లను రమ్మని యిప్పుడే వైర్ చేయాలి.

వా: నీ ప్రవర్తన నాకేం బోధపడలేదు. ఎందుకా గాభరా! అసలు ఇంకా నయం-అందరికీ ఒక్కొక్కటి 18-0-0 కిచ్చి నాకు 16-0-0 చొ॥ రెండూ ఒక్కసారి కొన్నానుకదా అని యిచ్చాడు.

అ: తెలివిగానీ-చక్కటి శాలువా ఒకటి 18-0-0 లయినా యిచ్చికొంటే... పనికిరాదూ? నేను సేవింగ్ చేస్తూంటే-మీరు షేవింగు చేస్తున్నారు-నే నీ ఊర్లో ఒక్క నిముషం ఉండను. పదండి మన ఊరే పోదాం. "మడిదున్నుకు బ్రతుకవచ్చు మహిలోసుమతీ" అన్నారు. పండించుకొని పదిమందికి పెట్టి మనం తినొచ్చు. పట్నవాసంలో చలామణి కానినార్ని-పల్లెలకు పంపేయాలని నేనో తీర్మానం చేద్దును-ఎసెంబ్లీలో నాకేసీటుంటే— ★

"మా శాపురా, నన్ను గాడిద అన్నాడు వాడు?"

"అల్లాగేం? భస్తే బివ్వా కోళ్ళు"

"మరేమి చెయ్యమంటావ్?"

"చేతనైతే ఋజువు చెయ్యమను."


రు 1000 బహుమానం
లెప్రసీ క్యూర్
(రిజిష్టర్డు)
కుష్టు, బొల్లి, సుఖరోగాదులకు గ్యారంటీ చికిత్స.
అన్ని భాషలలోను కేటలాగు ఉచితం.
లక్ష్మీ అండ్ కో
(రిజిష్టర్డు)
H. O. వాల్తేరు. ఆర్. యస్.
బ్రాంచీలు:
2/135 బ్రాడ్వే, మదరాసు. గాంధీనగర్, విజయవాడ. కటక్, సికింద్రాబాదు, రాజమండ్రి etc.

మిత్రాంజనము
(రిజిష్టర్డు)

నొప్పులకు బాధలకు కాల్పులకు
దివ్యాంజనము
అన్ని మందుషాపులలోను దొరకును
ఏజంట్లు కావలయును
మిత్రఫార్మసీ [రిజిష్టర్డు]
తెనాలి. M & S.M.Ry

రత్నపురుషవేషాం
సువర్ణము, కొల్లయములు కలిపి తయారుచేయబడినది. శుక్లనష్టము, గుండెదడ, నరముల బలహీనము అతిమూత్రము మొ॥ మేహ వ్యాధులను హరించును. బలమును, కాంతిని, ధాతుపుష్టిని, యిచ్చును అనేక యోగ్యతా పత్రాలు కలవు. డబ్బా రు. 3-12-0 వి. పి. అ. 14.
ఇండియన్ మెడిసన్ హౌస్,
లక్ష్మీటాకీసు రోడ్డు - విజయవాడ-2.